# ప్లక్ష ద్వీపం

పిల్లలూ మేరు పర్వతం, జంబూ ద్వీపం గురించి చదివాము కదా...ఇప్పుడు రెండవ ద్వీపం "ప్లక్ష ద్వీపం" గురించి చూద్దామా ?

ప్లక్ష ద్వీపం అంతా పచ్చగా కళ కళలాడుతూ ఉంటుంది అట. పవిత్ర నదులతో, పర్వతాలతో శోభిల్లుతూ ఉంటుంది అని చెపుతారు. ప్లక్ష ద్వీప విస్తీర్ణానికి వస్తే , అది జంబూ ద్వీపానికి రెండింతలు ఉంటుంది.ప్లక్ష ద్వీపానికి తలమానిక వృక్షం ఏమిటో తెలుసా ? "అత్తి చెట్టు". ఆంగ్లములో "ఫిగ్ ట్రీ" అంటారు.

ప్లక్ష ద్వీపం చుట్టూరా ఏ సముద్రం ఉందో తెలుసా మీకు ? అవును - చెరుకు రస సముద్రం

పురాణ కాలంలో దీనికి సార్వభౌముడిగా మేధాతిథి అనే చక్రవర్తి పాలించేవాడు అట.ఆయనకి ఏడుగురు కొడుకులు అని, వారు గొప్ప వీరులు అని చెపుతారు. వారి పేర్లు ఏమిటో చూద్దామా ?

- శాంతభయ
- శిశిర
- సుఖోదయ
- ఆనంద
- శివ
- క్షేమక
- ధ్రువ



PDF created with pdfFactory trial version www.pdffactory.com

ప్లక్ష ద్వీపాన్ని మేధాతిథి తన ఏడుగురు కొడుకులకి ఏడు భాగాలుగా విభజించి ఇచ్చి పాలించుకోమన్నాడట.ఆ ఏడు భాగాలు ఆయా రాజుల పేర్ల మీద పిలవబడుతున్నాయి.

ఇప్పుడు ప్లక్ష ద్వీపంలో ఉన్న కొన్ని పర్వత శిఖరాల గురించి చూద్దామా ?

- గోమేధ
- చంద్ర
- నారద
- దుందుభి
- సోమక
- సుమన
- వైభ్రాజ

పైన చెప్పిన ప్లక్ష ద్వీప ఏడు భాగాల్లో సప్త దివ్య నదులు పారుతూ ఉండేవి అట. వాటి పేర్లు ఏమిటో ఇప్పుడు చూద్దాం

- అనుతప్త
- శిఖి
- విపాశ
- త్రిదివ
- క్రము
- అమృత
- సుకృత



PDF created with pdfFactory trial version www.pdffactory.com

అదర్రా పిల్లలూ ప్లక్ష ద్వీప విశేషాలు. తరువాత శాల్మలి ద్వీపం గురించి తెలుసుకుందాము. అప్పటిదాకా ఓపిక పట్టండి.

Keywords: plaksha sweepam, plaksha dwlpam, gOmEdha, Chandra, nArada, dundubhi, sOmaka, sumana, vaibhrAja, Saantabhaya, SiSira, sukhOdaya, Ananda, Siva, kshEmaka, dhruva



PDF created with pdfFactory trial version www.pdffactory.com